# క్షయ రోగుల్లో ప్రతికూల ఔషధ ప్రతిచర్య నిర్వహణ కోసం మార్గదర్శిని

Joint
Effort for
Elimination of
Tuberculosis

# విషయాంశాలు


**అధ్యాయం I**

ప్రతికూల ఔషధ ప్రతిచర్య **ADR** అంటే ఏమిటి 1

**అధ్యాయం II**

సాధారణ **ADR** లు మరియు వాటి నిర్వహణ 3

**ADR** గురించి క్షయ రోగులకు తెలియజేయడం 10

**అధ్యాయం III**

**ADR** ల తీవ్రత
**ADR** నిర్వహణలో చికిత్సా సమన్వయకర్తల పాత్ర
**ADR** నిర్వహణ కోసం క్షయ రోగులను వైద్యుల వద్దకు సిఫార్సు చేయడం 11

అధ్యాయం

# 1 ప్రతికూల ఔషధ ప్రతిచర్య అంటే ఏమిటి

## పరిచయం

క్షయ చికిత్స కోసం అనేక రకాల ఔషధాలు ఉపయోగించాల్సి ఉంటుంది. అయితే, ఆ ఔషధాలకు సహన శక్తి ప్రదర్శించడంలో చాలామంది రోగులకు కొన్ని ఇబ్బందులు అనుభవంలోకి వస్తుంటాయి. ఈ ఔషధాలకు వ్యక్తుల ప్రతిస్పందన అనేది భిన్నంగా ఉంటుంది కాబట్టి, వాటిని ముందే పసిగట్టడం సాధ్యం కాదు. ఔషధ దుష్ప్రభావాలు మరియు వాటి నిర్వహణ గురించి మీ రోగులు మిమ్మల్ని అడిగే ప్రశ్నల నిర్వహణలో సహాయపడడానికి ఈ మ్యానువల్ మీకు మెరుగ్గా సహాయపడగలదు.

## ప్రతికూల ఔషధ ప్రతిచర్య (ADR) అంటే ఏమిటి?



ఒక ఔషధం తీసుకున్న తరువాత అనుభవంలోకి వచ్చే లేదా ఔషధం కారణంగా చోటుచేసుకున్నట్లు భావించబడే ఒక అవాంఛిత లేదా ప్రమాదకర ప్రతిచర్యను **ADR** అంటారు.

ప్రతికూలత ప్రభావ తీవ్రత అనేది సహించగలిగిన మరియు తేలికపాటి **ADR**లు అనే స్థాయి నుండి తీవ్రమైన మరియు ప్రాణాపాయ **ADR**లు అనే స్థాయి వరకు ఉంటాయి.





క్షయ వ్యతిరేక చికిత్స తీసుకుంటున్న ప్రతి క్షయ రోగిని ప్రతికూల ఔషధ ప్రతిచర్య కోసం నిశితంగా పరిశీలించాలి. అప్పుడే, అతడు/ఆమె చికిత్స మానేయకుండా ఉంటారు.

క్షయ చికిత్స ఫలితం మెరుగ్గా ఉండాలంటే, **ADR**లను ప్రారంభంలోనే గుర్తించడం మరియు తగిన నిర్వహణ చేపట్టడమనేది తప్పనిసరి.





## ఏ రోగుల్లో ADRలు తీవ్రమయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది?

**ADR** అనేది ఏ క్షయ రోగిలోనైనా ఏర్పడవచ్చు. అయితే, కొందరు రోగుల్లో మాత్రం **ADR** తీవ్రమయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది

క్షయ వ్యతిరేక చికిత్స సమయంలో మద్యం తీసుకునే వారిలో ఈ ప్రమాదం ఎక్కువ.





అలాగే, క్షయ కోసం క్షయ వ్యతిరేక చికిత్సతో పాటు ఇతర (హోమియోపతి, ఆయుర్వేదం, యునానీ, మొదలైనవి) ఔషధాలు తీసుకునే వారిలోనూ ఈ ప్రమాదం ఎక్కువ.

ఇతర వ్యాధులతో బాధపడే వారిలో అంటే, మధుమేహం, అధిక స్థాయిలో BP (హైపర్‌టెన్షన్), థైరాయిడ్ రుగ్మత, కాలేయం మరియు మూత్రపిండాల సంబంధిత వ్యాధులు కలిగిన వారిలో ఈ ప్రమాదం తీవ్రంగా ఉంటుంది.





HIV ఇన్‌ఫెక్షన్‌తో బాధపడే క్షయ రోగులు

వయసు మళ్లిన క్షయ రోగులు





రక్తహీనత మరియు పోషకాహార లోపం కలిగిన వారిలో

క్రమం తప్పకుండా ఔషధాలు తీసుకోని వారిలో ఇలాంటి పరిస్థితి ఉంటుంది.



అధ్యాయం

# 2 సాధారణ ADR లు మరియు వాటి నిర్వహణ




## వికారం మరియు వాంతులు

కడుపులో అసౌకర్యంగా ఉండడం మరియు వాంతి వచ్చేలాంటి భావన



కాలం గడిచే కొద్దీ ఈ సమస్య పరిష్కారమమతుందని రోగులకు నచ్చచెప్పండి మరియు భరోసా ఇవ్వండి.



కొన్ని నిమిషాల వ్యవధి తర్వాత ఔషధాలు తీసుకోవాల్సిందిగా సూచించండి.



ఔషధాలతో పాటు అరటిపండు తినాల్సిందిగా రోగులకు సలహా సూచించండి.



ఔషధాలు తీసుకోవడానికి ముందు కొద్దిపాటి ఆహారం తీసుకోవాల్సిందిగా రోగులకు సూచించండి.



తగినంత నీళ్లు తాగుతున్నారని నిర్ధారించుకోండి. అవసరమైన పక్షంలో ORS తీసుకోవాల్సిందిగా సూచించండి.



అసౌకర్యం తగ్గడానికి నిమ్మపండు వాసన చూడడం లాంటి ఇంటి చిట్కాలు సూచించండి. డాక్టర్‌సూచన మేరకు యాంటాసిడ్ అసిలాక్ లేదా రాంటాక్ ఉపయోగించవచ్చు. మందుల చీటీ లేకుండానే (OTC) ఇవి లభిస్తాయి.



వికారం కొనసాగడం, వాంతిలో రక్తం కనిపించడం మరియు/లేదా తీవ్రమైన నిర్జలీకరణ (డీహైడ్రేషన్) పరిస్థితి ఏర్పడితే వారికి చికిత్స చేసే డాక్టర్ వద్దకు వెళ్లాల్సిందిగా సూచించండి.





## గ్యాస్ట్రైటిస్ మరియు పొత్తి కడుపులో నొప్పి

**కడుపు కింది భాగంలో చర్మం ఎర్రబారడం మరియు వాపు లాంటివి నొప్పి మరియు అసౌకర్యానికి దారితీస్తాయి.**



కాలం గడిచే కొద్దీ ఈ సమస్య పరిష్కారమమతుందని రోగులకు నచ్చచెప్పండి మరియు భరోసా ఇవ్వండి.



ఔషధాలు తీసుకోవడానికి ముందు కొద్దిపాటి ఆహారం తీసుకోవాల్సిందిగా సూచించండి.



పొత్తికడుపులో నొప్పి తీవ్రంగా ఉంటే లేదా వాంతిలో రక్తం కనిపిస్తే, డాక్టర్ వద్దకు వెళ్లాల్సిందిగా సిఫార్సు చేయండి.

## విరేచనాలు

ఆపుకోలేని, నీళ్ల లాంటి విరేచనాలు లేదా తరచుగా మలవిసర్జనకు వెళ్లాల్సి రావడం.



ఈ పరిస్థితి సాధారణమే అని, కాలం గడిచే కొద్దీ పరిస్థితి చక్కబడుతుందని రోగులకు నచ్చచెప్పండి మరియు భరోసా ఇవ్వండి.



ద్రవాహారం (నీళ్లు, మజ్జిగ, నిమ్మరసం, మరియు కొబ్బరి నీళ్లు) తీసుకునేలా ప్రోత్సహించండి.



ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ ఇవ్వండి మరియు నిర్జలీకరణ లక్షణాలు కనిపిస్తున్నాయేమో గమనించాల్సిందిగా రోగి/వారి కుటుంబానికి చెప్పండి.



రోగిలో నిర్జలీకరణ తీవ్రమైతే డాక్టరు వద్దకు వెళ్లాల్సిందిగా సిఫార్సు చేయండి



## తలనొప్పి మరియు తలతిప్పడం

తలలో నొప్పి లేదా పడిపోతున్నట్టుగా లేదా తల తిరుగుతున్నట్టుగా ఉండడం.



కాలం గడిచే కొద్దీ ఈ సమస్య పరిష్కారమవుతుందని రోగులకు నచ్చచెప్పండి మరియు భరోసా ఇవ్వండి.



ద్రవాలు తీసుకునేలా ప్రోత్సహించండి.



సమస్య కొనసాగుతుంటే మరియు/లేదా తీవ్రత పెరుగుతుంటే డాక్టరు వద్దకు వెళ్లాల్సిందిగా సిఫార్సు చేయండి.

## చర్మం మీద దద్దుర్లు, దురదలు మరియు అలర్జీ ప్రతిచర్యలు

చర్మం కందినట్టుగా మారి అసౌకర్యానికి దారితీయడం



కాలం గడిచే కొద్దీ ఈ ప్రతిచర్యలు తగ్గుతాయని రోగులకు నచ్చచెప్పండి మరియు భరోసా ఇవ్వండి.



పొడి చర్మం ఉంటే మాయిశ్చరైజర్ వాడాల్సిందిగా సూచించండి.



అలర్జీ ప్రతిచర్యలు తీవ్రంగా ఉంటే/లక్షణాలు ఏమాత్రం తగ్గకపోతే లేదా లక్షణాలు మరింత తీవ్రమైతే డాక్టరు వద్దకు వెళ్లాల్సిందిగా సిఫార్సు చేయండి

## కీళ్లలో నొప్పి

మోకాళ్లు, మణికట్టు, మోచేతులు మరియు ఇతర కీళ్లలో నొప్పి.



కాలం గడిచే కొద్దీ ఈ సమస్య పరిష్కారమవుతుందని రోగులకు నచ్చచెప్పండి మరియు భరోసా ఇవ్వండి.



ఐబూప్రొఫెన్ కలిగిన ఔషధాలు తీసుకోవద్దంటూ రోగులకు నచ్చచెప్పండి. బదులుగా పారాసెట్మాల్ (క్రోసిన్) తీసుకోవడం ద్వారా నొప్పుల నుండి ఉపశమనం పొందవచ్చు.



ఒకటి కంటే ఎక్కువ కీళ్లలో నొప్పి, లేదా నొప్పులు అస్సలు తగ్గకపోతే డాక్టర్ వద్దకు వెళ్లాల్సిందిగా సిఫార్సు చేయండి.

## చేతులు మరియు పాదాల్లో జలదరింపు, మంట, తిమ్మిరి

చేతులు మరియు పాదాల్లో అసాధారణ అనుభూతితో పాటు ఆయా ప్రదేశాల్లో స్పర్శ లేదా ఒత్తిడి జ్ఞానం లేదా 'పిన్నులు లేదా సూదులు' గుచ్చినా తెలియకపోవడం లాంటి పరిస్థితి.



కాలం గడిచే కొద్దీ ఈ సమస్య పరిష్కారమవుతుందని రోగులకు నచ్చచెప్పండి మరియు భరోసా ఇవ్వండి



రోగులు పెరిడాక్సిన్ తీసుకుంటున్నారని నిర్ధారించుకోండి. రోగి పెరిడాక్సిన్ తీసుకోనప్పటికీ, జలదరింపు మరియు తిమ్మిరి కొనసాగుతుంటే, ఫిజీషియన్ చికిత్సకు సిఫార్సు చేయండి



సమస్య కొనసాగుతుంటే డాక్టరు వద్దకు వెళ్లాల్సిందిగా సిఫార్సు చేయండి.



## కామెర్లు

కళ్లు, చర్మం, శ్లేష్మ ఉపరితలం లేత పసుపు రంగులో ఉంటుంది.



ఇదొక అసాధారణ ADR.



రోగి తక్షణం అన్ని ఔషధాలు నిలిపివేయాలి మరియు చికిత్స చేస్తున్న ఫిజీషియన్‌ను వెంటనే కలుసుకోవాలి.

## అలసట మరియు డస్సిపోవడం

శక్తి తగ్గిపోవడం, శారీరకంగా మరియు మానసికంగా అలసిపోవడం



ప్రత్యేకించి కొనసాగింపు దశ (Cp)లో అలసట మరియు డస్సిపోతున్నట్టు రోగి చెప్పినట్లయితే, తేలికపాటి వ్యాయామం చేయాలని, కొద్ది దూరం నడవాలని మరియు ఉదయం ఎండలో కూర్చోవాలని సూచించండి.



ఆరోగ్యవంతమైన మరియు పోషకాలతో నిండిన ఆహారం తీసుకోవాలని నొక్కి చెప్పండి.

## జుట్టు రాలడం మరియు చర్మం నల్లబారడం

తీవ్రంగా జుట్టు రాలిపోవడం మరియు చర్మం రంగు మారడం.



రోగి ఆందోళనలు గుర్తించండి శరీరంలో వచ్చే మార్పులను అంగీకరించడం చాలా కష్టమనే విషయాన్ని మీరు గుర్తించినట్టుగా రోగికి నచ్చజెప్పండి. అయితే, వ్యాధితో పోరాటం మీదే ప్రధానంగా దృష్టి పెట్టేలా రోగిని ప్రోత్సహించండి.



చికిత్స పూర్తికాగానే, శరీరం దానంతటే అదే మామూలు స్థితికి వస్తుందని మరియు రోగి పరిస్థితి మెరుగవుతుందని భరోసా ఇవ్వండి.



చికిత్స పూర్తయిన తర్వాత, ఈ విషయమై రోగులు స్పెషలిస్టు వద్ద కూడా సలహా తీసుకోవచ్చు.



ఆరోగ్యవంతమైన మరియు పోషకాలతో నిండిన ఆహారం తీసుకోవాలని నొక్కి చెప్పండి



## ADR గురించి క్షయ రోగులకు తెలియజేయడం

- మీరు ఈరోజు హుషారుగా/ చక్కగా కనిపిస్తున్నారు. మీకెలా అనిపిస్తోంది? అని అడగండి.
- వారి సమాధానాన్ని బట్టి మీ ప్రశ్న ఉండేలా చూసుకోండి. నా వీపు చాలా నొప్పిపెడుతోంది అని ఆ వ్యక్తి చెబితే, మీ వీపు చాలా నొప్పి పెడుతోందా, అది మీకు చాలా కష్టంగా ఉందా? అని అడగండి.
- రోగి చెప్పేది శ్రద్ధగా వినండి.
- ఏం జరుగుతోందో అర్థం చేసుకోవడంలో రోగులకు సహాయపడండి
- రోగి వెళ్లి డాక్టరును కలిశారా, లేదా అని మరియు వాళ్లు ఎలాంటి భావనలో ఉన్నారో తెలుసుకోండి
- రోగి ఏం చేయాలని డాక్టరు చెప్పారో దానిని అర్థం చేసుకోండి
- వెంటనే నిర్ణయాలకు వచ్చేయకండి
- అదేమంత పెద్ద సమస్య కాదని చెప్పేయకండి; రోగికి మరియు వారి కుటుంబానికి అది చాలా పెద్ద కష్టమని అర్థం చేసుకోండి
- వాళ్ల నొప్పిని మరియు/లేదా ఇబ్బందులను గుర్తించండి. అయితే, త్వరలోనే ఆ సమస్యలన్నీ సమసిపోతాయని వాళ్లకి భరోసా ఇవ్వండి.
- వాళ్ల ఇబ్బందులు తాత్కాలికమని మరియు త్వరలోనే ముగిసిపోతాయని వాళ్లకు గుర్తు చేయండి
- మీ ఆరోగ్యం మెరుగవుతున్న లక్షణాలు కనిపిస్తున్నాయని రోగికి భరోసా ఇవ్వండి
- ఏదైనా దశలో రోగి ఆరోగ్యంలో మెరుగుదల లేదని అనిపిస్తే ఫిజీషియన్‌కు సిఫార్సు చేయండి
- వారి కుటుంబాన్ని అందులో భాగం చేయండి

అధ్యాయం

# 3 ADR ల తీవ్రత, వాటి నిర్వహణ మరియు ఏ సమయంలో డాక్టరుకు సిఫార్సు చేయాలి

| సాధారణ ADR లు | చికిత్సా సమన్వయకర్త | | చికిత్స చేసే ఫిజిషియన్‌కు సిఫార్సు చేయాలి | |
|---|---|---|---|---|
| | తేలికపాటి | మోస్తరు | తీవ్రమైన | అత్యంత తీవ్రమైన |
| వికారం మరియు వాంతులు | నిర్జలీకరణ లక్షణాలు లేకుండా వికారం మరియు వాంతులు | దాహం, మగత, అలసట, నోరు మరియు కళ్లు పొడిబారడం, తక్కువ మూత్రం మరియు రోజుకి 4 సార్లు కంటే తక్కువ లాంటి నిర్జలీకరణ లక్షణాలతో పాటు వికారం మరియు వాంతులు. | తీవ్రమైన వాంతులు, తీవ్రమైన నిర్జలీకరణ లక్షణాలు, ఎలక్ట్రోలైట్ అసమతుల్యత. | అన్ని సంకేతాలు మరియు లక్షణాలు తీవ్రం కావడం మరియు వాంతుల్లో రక్తం, స్మారక స్థితిలో మార్పులు. |
| గ్యాస్ట్రైటిస్ మరియు పొత్తి కడుపులో నొప్పి | అప్పుడప్పుడూ అసౌకర్యం, ఆమ్లం గొంతులోకి రావడంతో పాటు నోటిలో పుల్లటి రుచి | పొత్తికడుపు పైభాగంలో మండుతున్న భావన మరియు కొన్నిసార్లు అసిడిటి. | పొత్తికడుపులో తీవ్రమైన నొప్పి, అసిడిటి, పెద్ద శబ్దంతో తేన్పులు, అపానవాయువు విడుదల. | అన్ని సంకేతాలు మరియు లక్షణాలు తీవ్రం కావడం మరియు వాంతుల్లో రక్తం, స్మారక స్థితిలో మార్పులు, ఎలక్ట్రోలైట్ అసమతుల్యత. |
| విరేచనాలు | నిర్జలీకరణ సంకేతాలు మరియు లక్షణాలు లేకుండా 2-3 విరేచనాలు. | నిర్జలీకరణ సంకేతాలు మరియు లక్షణాలు లేకుండా 3-10 సార్లు ఆపుకోలేని లేదా నీళ్ల లాంటి విరేచనాలు. | 10 కంటే ఎక్కువసార్లు నీళ్ల విరేచనాలు, నిర్జలీకరణ సంకేతాలు మరియు లక్షణాలు, ఎలక్ట్రోలైట్ అసమతుల్యత. | అన్ని సంకేతాలు మరియు లక్షణాలు తీవ్రం కావడం; మలంలో రక్తం, జ్వరం, తీవ్రమైన పొత్తికడుపు నొప్పి, స్మారక స్థితిలో మార్పులు. |
| చేతులు మరియు పాదాల్లో జలదరింపు, మంట, తిమ్మిరి | చేతులు మరియు అరికాళ్లలో తేలికపాటి తిమ్మిర్లు మరియు బలహీనత | ఒళ్లంతా జలదరింపు, కత్తితో కోస్తున్నట్టు, మండుతున్నట్టు లేదా సలపరంగా ఉండడంతో పాటు తిమ్మిర మరియు బలహీనత లాంటి లక్షణాలు క్రమంగా అధికం కావడం. | మోస్తరు న్యూరోపతి సంకేతాలు మరియు లక్షణాలు, తాకినప్పుడు తీవ్రమైన సున్నితత్వం. | సమన్వయం మరియు సమతౌల్యం లోపించడం, కండరాల బలహీనత, మలం మరియు మూత్ర విసర్జన మీద అతితక్కువ నియంత్రణ. |
| కీళ్లలో నొప్పి | కీళ్ల వద్ద తాకితే నొప్పి | నడిచేటప్పుడు నొప్పి మరియు కీళ్ల వద్ద వాపు మరియు ఎర్రబారడం, వెచ్చటి భావన. | బిగుసుకుపోవడం, వెలుసుదనం పెరుగుతున్న సంకేతాలు. | అన్ని సంకేతాలు మరియు లక్షణాలు తీవ్రం కావడం; బలహీనత, కీళ్ల కదలిక ఆగిపోవడం. |
| చర్మం మీద దద్దుర్లు, దురదలు మరియు అలర్జీ ప్రతిచర్యలు | దురదలు, చర్మం మీద దద్దుర్లు | జలదరింపు మరియు మండుతున్న భావనతో పాటు దురద మరియు చర్మం మీద దద్దుర్లు. | పెదాలు మరియు నాలుక మీద పగుళ్ల పరిమాణం మరియు వాపు తీవ్రత పెరుగుదలతో పాటు దురద | తీవ్రమైన మరియు ప్రాణాపాయ స్థితిని సూచించే అలర్జీ ప్రతిస్పందనలు లేదా నొప్పిపెట్టే దద్దుర్లు లేదా చర్మం వాలిపోవడంతో సహా తీవ్రమైన చర్మ రుగ్మతలు. |

Joint
Effort for
Elimination of
Tuberculosis